మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

మక్తల్ , నవంబర్ 11 వైస్ టుడే ప్రతినిధి: అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో మక్తల్ లో డయాలసిస్ సెంటర్ లేని కారణంగా నియోజకవర్గం పరిధిలో ఉన్న బాధితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియచేస్తూ వెంటనే మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడమనేది అత్యవసరమైనటువంటీ విషయమని వెంటనే దీనిని మేము స్టేట్ హెల్త్ సెక్రటరీ కి పంపించి మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటయ్యాలా కృషి చేస్తామని అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, సంఘం సభ్యులు శ్రీహరి,తేజ వర్ధన్,రామ్ చందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత వివాహిత ప్రియాంక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కుంట భాస్కర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రియాంక కుటుంబానికి మూడెకరాల భూమిని కేటాయించాలి

కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్

వాయిస్ టుడే నవంబర్ 11(సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో దళిత వివాహిత ప్రియాంక కుంట భాస్కర్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంది. ప్రియాంక మృతికి కారమైన గుంట భాస్కర్ పై ఎస్సీ ఎస్టీ అత్యాచారం అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాల కిషన్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో ప్రజావాణి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మృతురాలు ప్రియాంకకు ఇద్దరు కూతుర్లు రెండు సంవత్సరాలు పెద్ద పాప ఐదు నెలల చిన్న పాప ఉన్నారని తెలిపారు. ప్రియాంక కుటుంబానికి మూడెకరాల భూమిని కేటాయించాలని కోరగా కలెక్టర్ స్పందించి, మర్కుక్ తాసిల్దార్ వివరాలు తెలుపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆ కుటుంబానికి న్యాయం చేస్తానని తెలిపిన కలెక్టర్ మను చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కర్బుజ కాయ మీద మహాశివుని చిత్రం వేసిన రామకోటి రామరాజు

ఎన్నో భగవంతుని చిత్రాలను చిత్రించిన ఘనత రామకోటిదే

భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు

వాయిస్ టుడే నవంబర్ 11 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి): కార్తీక సోమవారం సందర్భంగా మహా శివుని చిత్రాన్ని కర్బుజ కాయను ఉపయోగించి అత్య అద్భుతంగా మహా శివుని రూపాన్ని చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన భక్తిని చాటుకున్నాడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి భగవంతుని చిత్రాలు ఇన్నో భక్తితో చిత్రించానన్నాడు. కార్తీక మాసం మించిన మాసం మరొకటిలేదన్నారు. కోటి పుణ్యాలఫలితం కార్తీక మాసం అని అందరు దీపారాధన చేయాలని కోరారు. శివ కేశవులకు సమానమైన మాసం కార్తీక మాసం అన్నారు.

టీజీవో సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా వెంకటపుల్లయ్య

కొత్తగూడెం: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ (టీజీఓ) జిల్లా నూతన అధ్యక్షుడిగా సంగం వెంకటపుల్లయ్య, కార్యదర్శిగా వి.మహేశ్ ఎన్నికయ్యారు. కొత్తగూడెం అటవీ శాఖ డివిజనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా బాణోత్ దస్రు, ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసరావు, బి.వి.చలపతిరావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా బి.సులోచనారాణి, సంయుక్త కార్యదర్శులుగా ఎం.రవికిరణ్, ఎస్.చంద్రమోహన్, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎం.రాణి, కోశాధికారిగా జె.తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తిరుమలేష్, ప్రచార కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. టీజీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, టీజీ-ఈజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను లక్షిత వర్గాలకు అందించేందుకు ఉద్యోగులు కృషిచేయాలన్నారు. టీజీఓ సంఘం సూర్యాపేట, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, డా.రామారావు, ఎంపీడీవో, ఎంపీవో సంఘాల రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, శేషు, వివిధ సంఘాల బాధ్యులు కె.నాగేందర్, మల్లవరపు రాజేష్, డా.పి.విజయ్‌కుమార్, కంచర్ల సాయిభార్గవ చైతన్య పాల్గొన్నారు.

సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి

సమన్వయ సమావేశంలో డిజిపి డా.జితేందర్

భద్రాచలం, నవంబర్ 11 (వాయిస్ టు డే). సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై అప్రమత్తం గా ఉండాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ లో మావోయిస్టు సమస్య పై పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశం లో డిజిపి పాల్గొని సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు ల కదలికలు, తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. డీజిపి తో పాటు డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి, మల్టీ జోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి, ఈ పర్యటన లో పాల్గొన్నారు. వీరితో పాటు ఇతర సిఆర్పిఎఫ్ అధికారులు మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , ములుగు జిల్లా ఎస్పీ డా.శభరీష్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, గ్రేహౌండ్స్ ఎస్పీ రాఘవేందర్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు. ముందుగా సమన్వయ సమావేశానికి విచ్చేసిన డీజిపి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వాగతం పలికారు. అనంతరం పాల్గొన్న అధికారులతో సమన్వయ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులందరూ ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై ప్రస్తుత స్థితిగతులను డీజిపి గారికి వివరించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని,అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకులైన ఆదివాసీలను అభివృద్ధికి,సంక్షేమానికి దూరం చేస్తూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా మరియు ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నాయని అన్నారు.కానీ మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ,అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటూ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అనంతరం డిజిపి గారితో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు.

పోటెత్తిన తెల్ల బంగారం

ఖమ్మం వ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఈ సంవత్సరం గతంలో ఎన్నడూలేని విధంగా పొరుగు రాష్ట్రాల బయ్యర్లు పత్తి కొనుగోలు చేస్తున్నారు. ప్రధానంగా రాజస్థాన్, పంజాబ్, హరియాణా, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వ్యాపారులు ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్లపై దృష్టి సారించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ ఏడాది పంట దారుణంగా దెబ్బతినటంతో ఆయా రాష్ట్రాల జిన్నింగు మిల్లుల యజమానులు రంగంలోకి దిగారు. ఒక్క ఖమ్మం వ్యవసాయ మార్కెట్లోనే 30 మందికి పైగా లావాదేవీలు సాగిస్తుండగా, ఏన్కూరు, తల్లాడ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు ప్రాంతాల్లోని మార్కెట్లలో ఏజెంట్ల సాయంతో మరో 20మంది వరకు కొనుగోలు చేస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, ఏపీలోని వివిధ జిల్లాల నుంచి విపణికి వచ్చే పత్తిని తమ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. సాధారణంగా పొరుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ వ్యాపారులు పత్తి కొనుగోలుకు ఏపీపై ఎక్కువ ఆసక్తి చూపుతుంటారు. అక్కడ ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా లేకపోవటంతో బయ్యర్లు సరిహద్దున ఉన్న తెలంగాణలోని ఖమ్మంపై దృష్టి సారించారు.

కులగణన సర్వేలో వార్డ్ సభ్యులు తొందరపడొద్దు : వార్డ్ కౌన్సిలర్

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 11 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈరోజు నుండీ దాదాపు 15 రోజుల వరకు దాదాపు 100 ఇండ్ల నుండి 150 ఇండ్ల వరకు enumeratar ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేయటం జరుగుతోంది అలా వార్డులో 6గురు enumeratars వుంటారు, వార్డు సభ్యులు తొందర పడకుండా పూర్తి సమాచారం ఇవ్వగలరు.

ఎన్నికల ముందు గ్యారెంటీ... గెలిచాక గ్యారేజికి గ్యారంటీలు

బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య

వాయిస్ టుడే నవంబర్ 11 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట్ జిల్లా జగదేవపూర్ మహారాష్ట్రలో సీఎం రేవంత్ అబద్దాల ప్రవాహాన్ని కొనసాగించారని, తెలంగాణలో మోసం చేసినట్లు మహారాష్ట్ర ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారని బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆరు గ్యారెంటీలు అమయ్యాయో లేదో చెప్పాలి. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని. అభయహస్తంలో మొదటి హామీ మహిళకు రూ. 2500 దిక్కులేదు. మొదటి హామీకి దిక్కేలేదు.. మహారాష్ట్రలో కుతలు కుస్తున్నారు. మహిళలకు రూ.2500 అమలు చేశావా? ఒక్కో మహిళకు రూ. 27500 ప్రభుత్వం బాకీ ఉంది. ంవంత్ గోబల్స్ ప్రచారం చేస్తున్నాడు. మహారాష్ట్రకు వెళ్లి అన్ని అబద్దాలే ప్రచారం చేస్తున్నాడు. మొదటి సంతకం ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. రుణమాఫీపై మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలి. డిసెంబర్ 9 2023 రుణమాఫీ చేస్తామని మాట తప్పామని మహారాష్ట్ర ప్రజలకు చెప్పాలి.

42 లక్షల మందికి రూ.31 వేల కోట్ల చేస్తామని.. రూ.17వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. రుణమాఫీ చేశామని ట్విట్టర్లో ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసే ప్రయత్నం చేస్తోందని 40 లక్షలు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్లో పెట్టి మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేసుకుంటుంది.

రుణమాఫీ 7 నెలలు ఆలస్యం చేసి రైతులపై వడ్డీల భారం మోపింది కాంగ్రెస్ పార్టీ. బ్యాంకులు ముక్కుపిండి రైతుల నుంచి వడ్డీలు వసూలు చేశాయి. ప్రభుత్వం ఆలస్యం చేయటంతో రైతులపై వడ్డీ భారం పడింది. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజల కు అబద్ధాలు కాదు తెలంగాణలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని నిజాన్ని చెప్పాలని దాచారం కనకయ్య డిమాండ్ చేశారు.

రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. రైతు భరోసా ఎవరికిచ్చారని ప్రశ్నించారు. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఇచ్చారా. రైతు కూలీలకు ఇచ్చిన హామీ ఇవ్వలేదని చెప్పాలి. వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇచ్చారో లేదో చెప్పాలి. ఉన్న వడ్లను ప్రభుత్వం కొనకపోవడం తో రైతులు తక్కువ రేటుకు దళారులకు అమ్ముకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్రంలో ఎక్కడైనా బోనస్ వస్తుందా రేవంత్ చెప్పాలి. ఇండ్లు కూలగొట్టావు కానీ ఒక్క ఇళ్లు కట్టావా? 11 నెలల్లో ఒక్క ఇళ్లు కూడా కట్టలేదని మహారాష్ట్రలో చెప్పి ఉంటే నిజం ఒప్పుకోవాలి. ఒక్క ఇళ్లు కట్టలేదు కానీ.. వందల ఇండ్లు కూలగొట్టానని చెప్పాల్సి ఉండే. ఒక్కరికైనా 5 లక్షల భరోసా కార్డు ఇచ్చావా రేవంత్.? ఫీజు రియింబర్స్ మెంట్ బంద్ పెట్టిన ఘనత రేవంత్ ది. నేడు విద్యార్థులను, నిరుద్యోగులను రోడ్డు మీదికి తెచ్చావ్. రూ.4000 ఫించన్ ఇస్తానని వృద్ధులను మోసం చేశారు. ఒక్కొక్కరికి రూ. 26 వేల పెన్షన్ కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. 41 లక్షల మంది పెన్షన్ దారులకు ప్రభుత్వ బాకీ పడిందన్నారు.

10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ పచ్చి అబద్దాలు చెప్తున్నారని ఆరోపించారు. . ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పి, కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్టు మహారాష్ట్రలో చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. నోటిఫికేషన్ ఇచ్చింది లేదు.. ఎగ్జామ్ పెట్టింది లేదు మరి ఎలా 50,000 ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. అశోక్ నగర్ లైబ్రరీలో నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయించిన ఘనత రేవంత్ రెడ్డిదని మండిపడ్డారు. అర్ధరాత్రి ఆడపిల్లల్ని అరెస్ట్ చేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని.. ఉద్యోగాల భర్తీలో వైఫల్యంపై మహారాష్ట్రలో ఎందుకు చెప్పలేదు. జీవో 29 పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అన్యాయం చేశారు. ప్రశ్నించిన నిరుద్యోగులపై పోలీసులతో అణిచివేసే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా వడ్లు కొనే పరిస్థితి లేదు మద్దతు ధరకు వడ్లు కొనకపోవటంతో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు.రూ.1900లకే వడ్లు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది అన్ని వడ్లకు ఎంఎస్పీ, బోనస్ ఇస్తున్నానని ప్రకటించావు. రేవంత్ రెడ్డి అసమర్థత పాలనకు రోడ్ల మీద ఉన్న వరి కుప్పలే సాక్ష్యం. బోనస్ ఇచ్చానని బోగస్ మాటలు మాట్లాడావు. అన్ని వర్గాలను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి.నిరుద్యోగత యువతకు ఇస్తానన్న రూ. 4 వేల భృతి ఏమైంది. మహారాష్ట్రలో యువతను మోసం చేసే ప్రయత్నం చేశారు. ఎన్నికల హామీలను ఎగవేయటమే కాంగ్రెస్ నైజంగా మారింది. ఎన్నికల ముందు గ్యారెంటీ.. గెలిచాకా గ్యారేజీకి గ్యారెంటీలు. రేవంత్ ఇస్తామన్న గ్యారెంటీలు ఒక్కటీ అమలు చేయలేదు. గెలిచేదాకా గ్యారెంటీలు.. గెలిచిన తర్వాత గ్యారెంటీలు గ్యారేజీకి. ఎన్నికల ముందు ఓట్ల కోసం గ్యారెంటీల వల. గెలిచాకా కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓటర్లు విలవిల. పోలీసు కానిస్టేబుల్స్ రోడ్ల మీదికి వచ్చే పరిస్థితి వచ్చింది. హాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. సోనియమ్మ మాట.. రాహుల్ గాంధీ మాట అంటూ హామీలిచ్చారు ఇప్పుడా గాంధీలు ఎక్కడికి పోయారో తెలియదు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని అబద్ధాలు. వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఇప్పటి వరకు జీవో ఇవ్వలేదు. వడ్డీ లేని రుణం రూ. 5 లక్షల వరకే ఉంది. ప్రతీ అప్పుకు వడ్డీ లేని రుణం వర్తిస్తుందొ చెప్పాలి. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని పచ్చి అబద్ధాలు చెప్పారు. మహారాష్ట్ర ప్రజల్ని రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారు. మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారు. మహారాష్ట్ర ఎన్నికలకు రేవంతే డబ్బులు సమకూర్చుతున్నారు పాలన గాలికి వదిలి.. మంత్రులు రాష్ట్రాల బాట పట్టారు. తెలంగాణ డబ్బును రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు పంపుతున్నాడు. మహారాష్ట్రలో ఏ పార్టీకి అనుకూలంగా.. వ్యతిరేకంగా ప్రచారం చేయం. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై వాస్తవాలు చెప్పటం మా బాధ్యత మా బి అర్ ఎస్ పార్టీ బాధ్యత అని అన్నారు.